విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 1, సెప్టెంబరు 2024

శరవేగంగా పింఛన్ల పంపిణీ చేయాలి

100 శాతం పూర్తి చేయాలి
జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

విశాలాంధ్ర–అనంతపురం/ఆత్మకూరు : జిల్లా వ్యాప్తంగా శరవేగంగా పెన్షన్ల పంపిణీ 100 శాతం పూర్తి చేయాలని కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ అధికారులను ఆదేశించారు. శనివారం అనంతపురం కలెక్టరేట్లోని ఎన్.ఐ.సి వీడియో కాన్ఫ రెన్స్ హాల్ నుంచి జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీని మానిటర్ చేశారు. జిల్లాలో ఎక్కడెక్కడ పెన్షన్ల పంపిణీ నిదానంగా జరుగుతోందో అలాంటి చోట్ల పెన్షన్ల పంపిణీ వేగవంతంగా చేపట్టేలా మండల ప్రత్యేక అధికారులు, డీఆర్డీఏ అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఆయా మండలాలకు కేటాయించిన లక్ష్యం ప్రకారం ఎక్కడ పెండెన్సీ ఉందో అక్కడ దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో జేసీ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, డిఆర్డిఏ పిడి ఓబులమ్మ, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ సంపత్ కుమార్, సర్వే ఏడి రూపుల నాయక్, ఏపీడి ఈశ్వరయ్య, పాల్గొన్నారు. ఆత్మకూరు మండలంలోని బి.యాలేరులో కలెక్టర్ ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, డ్వామా పీడీ వేణు గోపాల్ రెడ్డి, తహసీల్దార్ లక్ష్మానాయక్ పేర్కొన్నారు.

వినాయక చవితి ఉత్సవాలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయండి

విశాలాంధ్ర–అనంతపురం: వినాయక చవితి ఉత్సవాల కోసం, నిమజ్జనం కార్యక్రమాల నిర్వహణపై పకడ్బందీగా అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధుల సహకారంతో, గణేష్ ఉత్సవ కమిటీల సమన్వయంతో జిల్లాలో సజావుగా ప్రశాంతంగా నిర్వహించాలని, ఇందుకు ప్రజలు సహకరించాలని కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ కోరారు. శనివారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో రానున్న వినాయక చవితి ఉత్సావాల నిర్వహణ కమిటీ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ అనంతపురం నగరంలో మున్సిపల్ కార్పొరేషన్ వారి సమన్వయంతో మన మందరం బాధ్యతగా మట్టి వినాయకులను పూజించి పర్యావరణానికి మేలు కలిగేలా చూడాల్సి ఉంటుందని, తెలిపారు.

టమోటా రైతులను ఆదుకోండి..

సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున

విశాలాంధ్ర–అనంతపురం: అనంత జిల్లా టమోటా రైతులను ఆదుకోవాలని, ప్రభుత్వమే టమోటాలను కొనుగోలు చేసి గిట్టుబాటు ధర కల్పించాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున శనివారం కలెక్టరేట్లోని జిల్లా రెవెన్యూ అధికారి రామకృష్ణారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనంత జిల్లా రైతులు అధిక సంఖ్యలో లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి టమోట పంటలను సాగు చేస్తున్నారన్నారు. పండిన పంటలను కక్కలపల్లి టమోట మార్కెట్కు తీసుకొని వస్తే తీనుగాని వస్తే ఇక్కడ మండివారు , వ్యాపారులు ఇద్దరు కుమ్మక్కై. జాక్ పాట్ పేరుతో 100 బాక్సులకు 4 బాక్సలు తీయడం జరుగుతుందన్నారు., ఎక్కడలేని ఎక్కడ లేని విధంగా మార్కెట్లో కమీషన్ కూడా 10%. మరియు బాక్సీలపైన హములీ పేరుతో అధిక దబ్బులు వసులు చేయడం జరుగుతుందన్నారు. అసలే గిట్టు బాటు ధరలు, లేని పరిస్థితులతో ఈరకంగా రైతులపై వివిధి పేర్లత వసూళ్లు చేయడం వల్ల తీవ్రంగా తీవ్రంగా నష్ట పోతున్నారని పేర్కొన్నారు. మదనపల్లి, పలమనేరు, మార్కెట్లో జాక్ పాట్ గాని బాక్సులపైన మరియు హమాలీల కూలీలు కూడా మండివారే కూలీలు భరిస్తున్నారన్నారు. జాక్పాట్ పేరుతో రైతులను బప్పించి వారి అనుమతితో బాక్సకు 2 లేదా 3 టమోటా కాయలు మాత్రమే తీసుకుంటున్నారన్నారు. కక్కులపల్లి మార్కెట్లో 100 బాక్సులకు నాలుగు బాక్సులు జాక్పాట్ పేరుతో దోపిడీ చేయడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఈ విధానాన్ని రద్దుపరిచి జాక్పాట్ ను రద్దు చేస్తూ రైతుల కమిషన్ కూడా 5 లేదా 7 శాతం మాత్రమే తీసుకొని బాక్స్ హమాలీలకు, కూలీలకు మండి వారితోనే కూలి ఇప్పించి టమోటా రైతులకు న్యాయం చేయాలన్నారు. ప్రభుత్వమే టమోటాలు కొనుగోలు చేసి టమోటా రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. కార్యక్రమంలో రాప్తాడు నియోజకవర్గం సిపిఐ కార్యదర్శి రామకృష్ణ, పి. ప్రతాప్,జి. దుర్గాప్రసాద్, బి.నగేష్ తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్ పంపిణీని పరిశీలించిన తాడిపత్రి మున్సిపల్ కమిషనర్

విశాలాంధ్ర–తాడిపత్రి: పట్టణంలోని రజక కాలనీ, పోరాట కాలనీ, భగత్‌సింగ్ నగర్, అంబేద్కర్ నగర్, నందలపాడు తదితర కాలనీలో శనివారం పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ శివ రామకృష్ణ పరిశీలించినారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ఆదేశాలతో మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి సమక్షంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమం ఉదయం 5 గంటలకే మొదలు పెట్టామన్నారు.జిల్లాలో తాడిపత్రి పట్టణం రెండో స్థానంలో ఉంది. కానీ పెన్షన్ పంపిణీలో తాడిపత్రి పట్టణం మొదటిలోనే ఉండేది. ఎందుకంటే పెన్షన్ లబ్దిదారుల కళ్ళు, తంబు పడకపోవడం తదితర సాంకేతిక కారణాలతో వెనుకబడి ఉందన్నారు. వచ్చేనెల ఇలాంటి సాంకేతిక కారణాలు లేకుండా పెన్షన్ పంపిణీ జిల్లాలో తాడిపత్రి మొదటి స్థానంలో ఉండేటట్లు కృషి చేస్తానని తెలిపారు.

విద్యా కమిటీ ఛైర్మన్ టీడీపీ ఏకగ్రీవం

విశాలాంధ్ర–పామిడి : మండలంలోని గజరాం పల్లి ప్రాథమిక పాఠశాలలో శనివారం జరిగిన పాఠశాల యాజమాన్యం కమిటీ టీడీపీ ఏకగ్రీవం అయింది. గతంలో జరిగిన పాఠశాల ఎన్నికలలో మండలంలోని గజరాం పల్లిలో ఎన్నిక కోరం లేక పెండింగ్ పడింది. టీడిపి బలపరిచిన పాఠశాల యజమాన్య కమిటీ చైర్మన్ ఎస్.సుజాత, ఉప చైర్మన్ కె.రమేష్ ఎన్నికయ్యారు. వీరిని టీడిపి నాయకులు మారుతి ప్రసాద్ రెడ్డి,మండ్ల రాజు, హనుమంతు రెడ్డి, లక్ష్మి కాంత్‌రెడ్డి అభినందించారు. మండ్ల రాజు మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా బాగా పని చేసి పాఠశాలలను అభివృద్ధికి కృషి చేసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు అలాగే ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంకి మంచిపేరు తేవాలని కోరారు. కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయుడు ప్రధానోపాధ్యాయుడు గురుమూర్తి, వీఆర్వో శివరాం పాల్గొన్నారు.

కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

విశాలాంధ్ర–అనంతపురం: రాష్ట్రంలో, జిల్లాలో వచ్చే మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురువనున్నట్లు వాతావరణ శాఖ సూచించిన నేపథ్యంలో కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి జిల్లా అధికారులు, మండల తహసీల్దార్ లు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ జి. రామకృష్ణారెడ్డి పరిస్థితులపై నిత్యం పర్యవేక్షణ చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులంతా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కూలిపోయే భవనాలకు ప్రజలు దూరంగా ఉండాలన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో అనంతపురం కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, కంట్రోల్ రూమ్ (ఫోన్ నంబర్లు : 8500292992, 08554-220009) ను ప్రజలంతా ఉపయోగించుకోవాలన్నారు. ఏమైనా ఇబ్బందులు వస్తే కంట్రోల్ రూమ్‌కు తెలియజేయాలని మ్యాన్ హోల్, కరెంట్ తీగలు తెగిపడే ప్రమాదాలు జరగకుండా చూడాలన్నారు. పొంగే వాగులు, వంకల వద్ద ప్రజలు ప్రమాదాల బారిన పడకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత తప్పనిసరి

డోజర్లు, జెసిబిలు, ట్రీ కట్టర్లు అందుబాటులో ఉంచండి : మేయర్

విశాలాంధ్ర బ్యూరో–అనంతపురం : వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అనంతపురం నగర మేయర్ మహ మ్మద్ వసీం అధికారులకు సూచించారు. శనివారం సాయంత్రం మేయర్ ఛాంబర్‌లో డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కోగటం విజయ భాస్కర్ రెడ్డిలతో కలిసి అధికారులతో అత్యవసర సమావేశం నిర్వహించారు. మేయర్ వసీం మాట్లాడుతూ తుఫాను ఉండడంతో ఏ సమయంలోనైనా వర్షం ఎక్కువగా కురిసే అవకాశం ఉంటుందని ఇప్పటికే ప్రధాన వంకల్లో పూడిక తీశామని పెద్ద కల్వర్టులు, వంతెనల వద్ద చెత్త చెదారం ఆగి ఉందని వాటిని కూడా తొలగించాలన్నారు. రజక నగర్‌లోకి కొద్దిపాటి వర్షం వస్తేనే మురుగు నీరు, వర్షం నీరు వెళ్లే ప్రమాదం ఉండడంతో అక్కడ తగు ఏర్పాట్లు చేయాల న్నారు. డెంగీ, మలేరియా ఇతరత్రా వైరల్ ఫీవర్ ఎక్కువగా ఉండడంతో ఎప్పటి కప్పుడు నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. నిల్వ ఉన్న చెత్తాచెదారం, ఖాళీ టెంకాయలు, ఇతర వ్యర్థాలు ఇళ్ల వద్ద లేకుండా చేయాలన్నారు. పాత భవనాలు ఉంటే ఆ ప్రాంతాల్లోని ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. తేమ ఎక్కువగా ఉండడంతో పారిశుధ్యంపై ఎక్కువగా దృష్టి పెట్టాలన్నారు. వర్షం కురుస్తుండ దంతో నీరు నిల్వ ఉండే అవకాశం ఉందని ఎక్కడైనా పైపులైను లీకేజీలు ఉంటే వెంటనే మరమ్మత్తులు చేయాలని ఆదేశించారు. డోజర్లు,జెసిబి లు,ట్రీ కట్టర్‌లు, డ్రైవర్లు, పారిశుధ్య సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా ముందే వారికి తగు సమాచారం అందివాలన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ శ్రీహరి బాబు, డిప్యూటీ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఎంహెచ్ఓ విష్ణుమూర్తి, ఎస్ఇ సూర్య నారాయణ, డీఈ సుధారాణి పాల్గొన్నారు.

ఎస్పీ చేతుల మీదుగా రూ.17,37,700 చెక్కులు అందజేత

విశాలాంధ్ర–అనంతపురం : ఉమ్మడి అనంతపురం జిల్లాలో హెూంగార్డు లుగా పని చేస్తూ పదవీ విరమణ పొందిన నలుగురికి జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ శనివారం రూ. 17,37,700ల్లల చెక్కులను అందజేశారు. ఉమ్మడి జిల్లాలో పని చేస్తున్న హెూంగార్డులు వెంకటసుబ్బమ్మ, నూర్జహాన్, రెహ్మాన్, గంగిరెడ్డిలు పదవీ విరమణ చేశారు. వీరిలో రెహ్మాన్ నిన్న అకాల మరణం చెందడంతో ఆయనకు ఇవ్వాల్సిన రూ. 4,32,000 ల చెక్కును ఆయన కుటుంబసభ్యులకు ఇంటికెళ్లి అందజేశారు. వెంకటసుబ్బమ్మకు రూ.4,39,200/-, నూర్జహాన్‌కు రూ.4,33,800 గంగిరెడ్డికు రూ.4,32,600 మొత్తం కలిపి రూ.17,37,700/- చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి, ఏ.ఆర్ డీఎస్పీ జి.మునిరాజ, ఏ.ఓ శంకర్, ఆర్ఐ లు కె.రాముడు, మధు, ఎస్బీ ఎస్ ఐ వెంకటక్రిష్ణ, బి.సూపరింటెండెంట్ ప్రసాద్, పాల్గొన్నారు.

నలుగురు మహిళా దొంగల అరెస్టు

రూ.3,55,000 విలువైన బంగారం రికవరీ

విశాలాంధ్ర–ఆత్మకూరు: గత 26న ఆత్మకూరు నుంచి అనంతపురం వెళ్లే ఆర్టీసీ బస్సులు నలుగురు మహిళా దొంగలు కలిసి 3, 55 000 విలువ గలిగిన బంగారు ఆభరణాలు చోరీ చేయగా శనివారం ఒడ్డుపల్లి టోల్గేట్ దగ్గర నిందితులను అరెస్టు చేసి డి.ఎస్.పి వెంకట శివారెడ్డి, సిఐలు హేమంత్ కుమార్, లు పేర్కొన్నారు. ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగలింపబడిన బంగారం మల్లెల నాగలక్ష్మి కి సంబంధించి 25 గ్రాముల చైను, శ్రీదేవి కి సంబంధించి 39 గ్రాముల నల్లపూసల దండ, చోరీకి గురయ్యాయి. అలాగే విడుపున కళ్ళు పోలీస్ స్టేషన్ పరిధిలో 18 గ్రాముల నెక్లెస్ నిందితులు చోరీ చేసినట్లు తెలిపారు అన్నారు. చోరీకి పాల్పడిన వారిలో అనంతపురం రూరల్ మండలానికి చెందిన రాచానపల్లి గ్రామానికి చెందిన గంటా దుర్గా లక్ష్మి (35), గంటా లలిత (38), చిత్తూరు జిల్లా నుంచి వచ్చి రాచానపల్లి లో నివాసం ఉంటున్న తోట లలిత (33), చిత్తూరు జిల్లా నుంచి వచ్చి మరో మహిళ మేకల దుర్గ (48) ఉన్నారన్నారు. ఈ నలుగురు ముద్దాయిలు కలిసి ఆత్మకూరు, విడపనకల్లు, కళ్యాణదుర్గం, కూడేరు పోలీస్ స్టేషన్ల పరిధిలో చోరీలకు పాల్పడినట్లు పేర్కొన్నారని డి.ఎస్.పి వెంకట శివారెడ్డి తెలియజేశారు. నిందితులను గుర్తించి బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నందుకు జిల్లా ఎస్పీ జగదీష్ డీఎస్పీ వెంకటశివారెడ్డిని ఇటుకలపల్లి సర్కిల్ సిఐ జే హేమంత్ కుమార్ ని, ఆత్మకూరు పిఎస్ ఇంచార్జి సిఐ సి వెంకటేష్ నాయక్ ను, ఏఎస్ఐ దస్తగిరి, హెడ్ కానిస్టేబుల్ హెచ్ చౌడప్ప, కానిస్టేబుళ్లు ఎస్ సురేష్ నాయక్ ఎం పెద్దన్న ఎస్ మహమ్మద్ అతిక్ కె హరికృష్ణ హెచ్ బొమ్మ శంకర్లను ప్రత్యేకంగా అభినందించారు. బంగారు ఆభరణాలతో ప్రయాణం చేసే మహిళా ప్రయాణికులు,బస్సులలో జాగ్రత్తగా ఉండాలని, కొత్త వ్యక్తులను ఎవరిని నమ్మవద్దని డీఎస్పీ హెచ్చరించారు.

అర్హత ఉంటే పార్టీలు చూడం.. మాది ప్రజా ప్రభుత్వం

-క్యాలెండర్‌లో తేదీ మారకముందే..
98 శాతం ఫించన్లు పంపిణీ
-ఎమ్మెల్యే పరిటాల సునీత

విశాలాంధ్ర–కనగానపల్లి(రామగిరి): అర్హత ఉంటే పార్టీలు చూడం.. మాది ప్రజా ప్రభుత్వమని, క్యాలెండరులో తేదీ మారకముందే.. 98% శాతం పింఛన్లు పంపిణీ చేస్తున్నామని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. కనగానపల్లి మండలం నరసంపల్లి పంచాయతీ సోమరవాండ్లపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో భాగంగా సర్పంచ్ చంద్రశేఖర్, కన్వీనర్ యాతం పోతులయ్య, గ్రామస్తులు, అధికారులతో కలసి ఇంటింటికీ వెళ్లి పింఛన్ సొమ్ము పంపిణీ చేశారు. ముందుగా వారి కుటుంబ పరిస్థితులు తెలుసుకుని.. ప్రతి నెల ఇంటి వద్దకే పింఛన్లు అందిస్తున్నారా అంటూ ఆరా తీశారు. పింఛన్ల పెంపుపై లబ్ధిదారుల స్పందన తెలుసుకున్నారు. ఈసందర్భంగా సునీత మాట్లాడుతూ సెప్టెంబర్ 1వ తేది ఆదివారం ఉండటం వలన ఉద్యోగులకు ఇబ్బంది లేకుండా ఒక్క రోజు ముందే పింఛన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. ఎన్నికల ముందు పింఛన్లు పెంచుతామని చెప్పామని.. అలాగే ఇంటి వద్దకే వచ్చి ఇస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. కానీ వైసీపీ నాయకులు ఇది సాధ్యం కాదని ఎద్దేవా చేశారని.. ఇప్పుడు వారు కూడా తాము పింఛన్లు అందిస్తున్న తీరు చూసి నోళ్లు మూసుకుంటున్నారని కామెంట్ చేశారు.ముఖ్యమంత్రి చంద్రబాబు మాట ఇచ్చారంటే అది కచ్చితంగా నెరవేరుస్తారని అన్నారు. కొత్త పింఛన్లు కూడా ఇచ్చే కార్యక్రమం త్వరలోనే ఉంటుందన్నారు.

నూతన టెక్నాలజీతో విద్యార్థుల భవిష్యత్తు బంగారుమయం

విశాలాంధ్ర– జేఎన్టీయూఏ: నూతన టెక్నాలజీలో విద్యార్థుల ఆలోచనలు అమలుపరిస్తే సరికొత్త ఆవిష్కరణలకు నాంది పలకాలని బెంగళూరులోని కాంగ్నిజెంట్ టెక్నాలజీ సోలుషన్స్ రిక్రూట్మెంట్, హెచ్ ఆర్ – చంద్రనాథ్ భట్ల పేర్కొన్నారు. శనివారం మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్‌లో ఇంటర్నల్ హ్యాక్ తాన్‌ను నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ అనేది దైనందిన జీవితంలో ఎదురయ్యే కొన్ని ముఖ్యమైన సవాళ్లను పరిష్కరించడంలో విద్యార్థులను నిమగ్నం చేయడానికి రూపొందించబడిన ఒక ప్రధాన దేశవ్యాప్త కార్యక్రమం అని, ఎంతో మంది టెక్నికల్ విద్యార్థులు ఆలోచనలు ఇతరులతో పంచుకుంటారని ఆయన అన్నారు. ఆవిష్కరణ, ఆచరణాత్మక సమస్య-పరిష్కార సంస్కృతిని పెంపొందించడానికి ఇది ఒక మంచి ప్లాటిఫార్మ్ అని, అధ్యాపకులకు , విద్యార్థులకు ఇది ఒక ఆమంచి అవకాశం అని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ మాట్లాడుతూ.. జాతీయ స్థాయి లో ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ వారు ప్రపంచంలోనే అతిపెద్ద హ్యాక్ తాన్ ను ప్రతి సంవత్సరము నిర్వహిస్తుందని, దేశం లోని ఇంజనీరింగ్ కళాశాలల నుంచి విద్యార్థులు పాల్గొంటారని అన్నారు. స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ అనేది మన దైనందిన జీవితంలో మనం ఎదుర్కొనే కొన్ని ముఖ్యమైన సమస్యలను పరిష్కరించడానికి విద్యార్థులకు ఓకే మంచి వేదికను అందించడానికి భారత దేశ ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని రూపొందిచిందని ఆయన అన్నారు. విద్యార్థులలో నాయకత్వ లక్షణాలతో పాటు నూతన ఆవిష్కర్తలు ప్రోత్సహించడంలో ఇలాంటి హ్యాకథాన్‌లు చాలా అవసరం అని అన్నారు. కృత్రిమ మేధస్సు, మెషిన్ లెర్నింగ్, డేటా సైన్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్‌తో సహా పలు డొమైన్‌లలో హ్యాకథాన్ సవాళ్లను పరిష్కరించడానికి కలశాల విద్యార్థులు గ్రూప్‌లుగా ఉండి సుమారు 80 టీం లు ఇందులో తమ ఆలోచనలను ప్రదర్శించారని, ఉత్తమ ప్రదర్శనలు ను మెయిన్ హ్యాక్ తాన్‌లో పాల్గొన్నారు కార్యక్రమంలో ట్రైనింగ్ అండ్ ప్లేసిమెంట్ డీన్ వేణు చౌదరి, సి.ఎస్.ఈ (ఏ.ఐ) విభాగాధిపతి డా.చొక్కనాదన్ పాల్గొన్నారు.

జనసంద్రంతో నిండిన ఆర్డీటీ క్రీడా స్టేడియం..

-'అనంత'కు జాతీయ స్థాయి క్రికెటర్లు
- పాస్‌ల కోసం వేలాదిగా తరలివచ్చిన క్రికెట్ అభిమానులు
- అరుదైన అనుభూతినిచ్చే వేడుక ..
ఏసీఏ కమిటీ సభ్యుడు మాంఛో ఫెర్రర్

విశాలాంధ్ర–జేఎన్టీయూఏ : అనంతపురం జిల్లాలో క్రికెట్ క్రీడా సందడితో ఆర్డిటి క్రీడా మైదానం కిక్కిరిసింది. ˘నివారం పాస్‌లు జారీ చేయడంతో క్రికెట్ అభిమానులు వేలాదిగా ఆర్డీటీ స్టేడియంకు చేరుకున్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీసు బందోబస్తు మధ్య దాదాపు 10 వేల పాస్‌లు పంపిణీ చేశారు. జాతీయ స్థాయి క్రికెటర్లతో కూడిన దులీప్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్‌కు అనంతపురం వేదికకానుంది. ఆర్డీటీ స్పోర్ట్స్ అకాడమీలో సెప్టెంబర్ 5వ నుంచి 22వ వరకు దులీప్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణలో వేగంగా జరుగుతున్నాయి.

జిల్లాలో దులీప్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్ అభిమానులకు పండుగ లాంటిదని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) త్రీమెన్ కమిటీ సభ్యుడు మాంఛో ఫెర్రర్ పేర్కొన్నారు. శనివారం ఆయన టికెట్ పంపిణీతో పాటు స్టేడియంలో ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం మాంఛో ఫెర్రర్ మీడియాతో మాట్లాడుతూ.. క్రికెట్ ప్రేమికులకు ఇదొక అరుదైన అనుభూతినిచ్చే వేడుక. అంతర్జాతీయ పోటీల తర్వాత జాతీయ క్రీడాకారులకు అత్యంత ప్రధానమైనది దులీప్ ట్రోఫీ అన్నారు. స్పోర్ట్స్ విలేజ్‌లో ఒకేసారి రెండు మ్యాచ్‌లు నిర్వహిస్తున్నప్పటికీ ప్రేక్షకులు తిలకించేందుకు ఒక మైదానంలోకి మాత్రమే అనుమతిస్తాము. బి%-% గ్రౌండ్‌లో కూర్చుకునేందుకు ఎలాంటి సౌకర్యాలు లేనందున అక్కడికి ఎవరినీ అనుమతించరు. మ్యాచ్‌లు స్టార్ స్పోర్ట్స్, జియోలో ప్రత్యక్ష ప్రసారం అవుతాయని వెల్లడించారు. మ్యాచ్ నిర్వహణ కోసం క్రికెట్ అభిమానులు సహకరించాలని కోరారు. మ్యాచ్‌లు ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరిస్తే ముున్ముందు అనంతపురం జిల్లాకు బీసీసీఐ మరిన్ని మ్యాచ్‌లు కేటాయించేందుకు అవకాశం ఉంటుందని మాంఛో ఫెర్రర్ పేర్కొన్నారు.

పోలీసులు భారీ భద్రత....క్రికెట్ మ్యాచ్‌కు పోలీసులు భారీ భద్రత ఏర్పాట్లు చేస్తున్నారు. మ్యాచ్ నిర్వహించే సమయంలో స్టేడియం చుట్టు పక్కల పెద్ద ఎత్తున పోలీసు బలగాల పర్యవేక్షణ ఉంటుందని అనంతపురం రూరల్ డీఎస్పీ ఎం.వి. శివారెడ్డి వెల్లడించారు. స్టేడియం సమీపంలోనే ప్రత్యేకంగా వాహనాల కోస పార్కింగ్ ఏర్పాటు చేశారు. మ్యాచ్‌లు జరిగే రోజున ఉదయం 8.30 నుంచి 10.30 గంటల వరకు మాత్రమే గ్రౌండ్‌లోకి ప్రవేశం ఉంటుంది. ఆ తర్వాత గేట్లు మూసివేస్తామని తెలిపారు.

బాబూ ప్రభుత్వమా మజాకా...

విశాలాంధ్ర–పామిడి: వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పంచాయతీ కార్యదర్శులు సురేంద్ర, లక్ష్మీ రాధ సచివాలయ ఉద్యోగస్తులు,టీడీపీ నాయకులు పెన్షన్ దారుల వద్దకు వేకువజామున 5 గంటలకే వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. సెప్టెంబర్ 1 ఆదివారం సెలవు రోజు కావడంతో ముందురోజే సామాజిక పింఛన్ల పంపిణీకి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పట్టుదలతో ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. 31న పెన్షన్ అందకపోతే సెప్టెంబర్ రెండో తేదీన సోమవారం ఇంటికి వచ్చే అందిస్తామన్నారు. పట్టణంలో ఎన్నడూలేని విధంగా వేకువజామునే నిద్రిస్తున్న వృద్ధులను లేపి పింఛన్లు అందించడంతో వృద్ధులు సైతం బాబూనా మజాకా అంటూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. పి.కొండాపురం టిడిపి నాయకులు రంగస్వామి యాదవ్, శ్రీనివాసులు, మండ్లరాజు, రామాంజనేయులు,బాలరాజు, లలేప్ప,మధు, ఎర్రజోడు రమేష్ పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుల పోస్టులు భర్తీ చేయాలి..

విశాలాంధ్ర–గుత్తి (గుంతకల్): ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులతో ముఖ్య నాయ కుల సమావేశం ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షులు శివమణి అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథి ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు వి.వినోద్ కుమార్,వెంకట్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధ్యాపకుల పోస్టులు భర్తీ చేయాలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధ్యాపకులు లేక ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్నారు అదేవిధంగా మౌలిక సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని నాలుగు సంవత్సరాల ఆన్లైన్ డిగ్రీని వెంటనే రద్దు చేయాలని కోరారు. అనంతరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నూతన కమిటీని ఎన్నుకున్నారు కళాశాల అధ్యక్ష కార్యదర్శులు హేమంత్, షేక్.మస్తాన్ సహాయ కార్యదర్శి సమీర్, వెంకట రాముడు, ఉపాధ్యక్షులు, హరికృష్ణ,సాయి,తిమ్మప్ప అదేవిధంగా మహిళల కమిటీ ఎంపిక చేశారు. అధ్యక్ష కార్యదర్శులు అఫ్రీన్,పావని సహాయ కార్యదర్శి సాదిక, రసిన, గిరిజ, ఉపాధ్యక్షులు శాంతి,శిరీష ,స్వప్న కొకన్వేర్ అనిత కోశాధికారి ఉమాదేవిని ఉన్నారు., కార్యక్రమంలో రాజేష్ రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

- ఎమ్మెల్యే దగ్గుపాటి

విశాలాంధ్ర–అనంతపురం: అనంతపురం జిల్లాకు భారీ వర్ష సూచన నేపథ్యంలో అధికార యంత్రాంగం మొత్తం అప్రమత్తంగా ఉండాలని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ ఆదేశించారు. రెండు మూడు రోజులపాటు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా నగరంలో డ్రైనేజీల్లో పూడిక కనిపించకుండా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మరువ వంక, నడిమి వంకలో నీటి ప్రవాహాలకు అడ్డంకులు లేకుండా చూడాలన్నారు. వంకల సమీపంలో ఉన్న కాలనీల ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది ఉన్నా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ను సంప్రదించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు.

డీసీఓని సస్పెండ్ చేయండి...

విశాలాంధ్ర–కూడేరు: అనంతపురం ఉమ్మడి జిల్లాలో అంబేద్కర్ గురుకుల పాఠశాలలకు డీసీఓగా బాధ్యతలు తీసుకున్నప్పటి నుండి నేటి వరకు ఆయన తీరు వివాదాస్పంగానే ఉందని, కలెక్టర్‌కి కూడా తెలియకుండ ఎటువంటి నోటిఫికేషన్ వెలబడకుండ మిగిలి ఉన్న సీట్లను భర్తీ చేశారని, దీంతో మెరిట్ విద్యార్థులు నష్టపోయారని, భర్తీ చేసిన సీట్లపై సమగ్ర విచారణ జరిపించాలని, ఆయన టూర్ ప్రోగ్రాం మూమెంట్ రిజిస్టర్ లపై విచారణ చేయించాలని విహెచ్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న కలెక్టర్ కోరారు. ఏదైనా సమాచారం కొరకు తల్లిదండ్రులు సంబంధిత ప్రజాసంఘాల నాయకులు ఎవరు ఫోన్ చేసినా ఫోన్ లిఫ్ట్ చేయకపోవడం ఆఫీస్‌కి వెళితే ఆఫీసులో లేకపోవడం ఫీల్డ్ కి వెళ్ళినాడని పొంతనలేని, సమాధానాలు చెప్తున్నారని, ఇటువంటి డిసిఓని తక్షణమే సస్పెండ్ చేసి విచారణ చేపట్టాలని వీహెచ్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

గుత్తి మున్సిపల్ కమిషనర్‌గా జబ్బర్ మియా

విశాలాంధ్ర–గుత్తి: మున్సిపాలిటీ నూతన కమిషనర్‌గా జబ్బర్ మియా శనివారం తన క్యాంపు కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. గతంలో విధులు నిర్వహిస్తున్న కమిషనర్ శ్రీనివాసులు కర్నూల్ కి బదిలీ అయ్యారు. మైదుకూరు మున్సిపల్ కమిషనర్ పనిచేస్తున్న జబ్బర్ మియా గుత్తికి బదిలీపై వచ్చారు.గుత్తి కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన జబ్బార్ మియాను ముందుగా మున్సిపల్ ఛైర్‌పర్సన్ వన్నూరు బి,వైస్ చైర్మన్ బిందే వరలక్ష్మి,మున్సిపల్ కౌన్సిలర్లు,సిబ్బంది పూలగుచ్ఛం అందజేసి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కమిషనర్ జబ్బర్ మియా మాట్లాడుతూ గుత్తి మున్సిపాలిటీని అభివృద్ధి పథం లో నడపడానికి కృషి చేస్తానని,అందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని తెలిపారు.

ఆవిష్కరణలతో పారిశ్రామిక అభివృద్ధి

విశాలాంధ్ర–జేఎన్టీయూఏ: విద్యార్థులు నిరంతర అన్వేషణ, ఆవిష్కరణలే పారిశ్రామిక అభివృద్ధి సాధ్యమని జేఎన్టీయూ అకాడమిక్ ప్లానింగ్ డైరెక్టర్ ఆచార్య ఎస్ వి సత్యనారాయణ పేర్కొన్నారు. శనివారం అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు ను కళాశాల చైర్మన్ ఎం.అనంత రాముడు, డైరెక్టర్ ఎం రమేష్ నాయుడు, ప్రో .సత్యనారాయణ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సమయపాలన సద్వినియోగం, పాఠ్యాంశాలపై అన్వేషణ, అధ్యయనం, నైపుణ్యాల, స్నేహితులతో సఖ్యత పాటించాలని సూచించారు. అనంతరం విద్యార్థులు వివిధ సాంస్కృతి కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో స్కిల్ డెవలప్మెంట్ డైరెక్టర్ ఎం సురేందర్ నాయుడు, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా కౌన్సిల్ సమావేశం

విశాలాంధ్ర–గుత్తి: మున్సిపాలిటీ కార్యాలయంలో నూతన మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియా ఆధ్వర్యంలో చైర్మన్ వన్నూర్ బీ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మున్సిపల్ పరిధిలోని కౌన్సిలర్లు హాజరయ్యారు. కౌన్సిలర్ తమ పరిధిలో నెలకొన్న డ్రైనేజీ, నీరు,కుక్కల బెడద,విద్యుత్ లైట్లు, దోమల బెడద వంటి సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే సమస్యలను పరిష్కరించేలా కృషి చేస్తామన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి

www.visalaandhra.com   కర్నూలు, ఆదివారం 1, సెప్టెంబరు 2024

భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండండి

నోడల్ అధికారులు 3 రోజులు మండలాల్లో ఉండాలి : కలెక్టర్

విశాలాంధ్ర-పుట్టపర్తి: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా రానున్న మూడు రోజుల పాటు జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండి అన్ని రకాల ముందు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదేశించారు. జిల్లా అధికారులు, మండల నోడల్ అధికారులు, ఆర్‌డిఓలు, మున్సిపల్ కమిషనర్లతో తాశిల్దార్లతో తన ఛాంబర్ నుంచి శనివారం ఉదయం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. అల్పపీడనం శనివారం రాత్రి కళింగపట్నం వద్ద తీరం దాటుతుందని, ఈ నేపథ్యంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని కలెక్టర్ చెప్పారు. ఈ వర్షాల కారణంగా జిల్లాలో ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టాలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. మండల నోడల్ అధికారులు ఈ మూడు రోజులపాటు మండలాల్లోనే ఉండి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించా లని సూచించారు. జిల్లా స్థాయితోపాటు, డివిజన్, మండల స్థాయిలో కూడా కంట్రోల్ రూములను ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యంగా రెవెన్యూ, పంచాయితీరాజ్, నీటి పారు దల, వైద్యారోగ్యశాఖ, విద్యుత్, వ్యవ సాయ, పశు సంవర్ధక, మత్స్య, ఉద్యాన, గృహనిర్మాణ శాఖలు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. కాజ్‌వేలు, కల్వర్టుల వద్ద ఈ మూడు రోజులూ కాపలా ఉంచాలని, నీరు పారే సమయంలో వాటిపై నుంచి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. రిజర్వాయర్ల నుంచి నీరు విడుదల చేసేముందు రెవెన్యూ అధికారులకు ముందస్తుగా సమాచారం ఇవ్వాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. గ్రామాల్లో అప్రమత్తంగా ఉండాలని డిపిఓకు సూచించారు. ఆసుపత్రుల్లో మందులు, అవసరమైన సామగ్రి సిద్ధంగా ఉంచాలన్నారు. విద్యుత్ స్తంభాలు నేలకూలడం, వైర్లు తెగిపడటం కారణంగా ఎక్కడా ప్రమాదాలు సంభవించ కుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీడీసీఎల్ అధికారులకు సూచించారు. జిల్లా స్థాయిలో పర్యవేక్షణకు కంట్రోల్ రూమ్ (నెం.08885 292432) ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర-కొత్తచెరువు : కొత్త చెరువులో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను కలెక్టర్ టిఎస్ చేతన్ పంపిణీ చేశారు. బుక్కపట్నం రోడ్డులో లబ్ధిదారులకు వారి ఇళ్ల వద్దకే వెళ్లి పింఛన్ మొత్తాన్ని అందజేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందిస్తామన్నారు. జిల్లా వ్యాప్తంగా సచివాలయ సిబ్బంది ఈ పంపిణీ కార్యక్రమాన్ని ఉదయం 6 గంటలకే ప్రారంభించారన్నారు.

ఘనంగా ఏఐటీయూసీ జెండా ఆవిష్కరణ..

- ప్రభుత్వాలు మారినప్పుడల్లా ఉద్యోగులకు అభద్రత
- ఏఐటీయూసీ గౌరవాధ్యక్షులు ఎం.వేమయ్య యాదవ్

ఏఐటీయూసీ జెండా ఆవిష్కరణ చేస్తున్న వేమయ్య యాదవ్

విశాలాంధ్ర-కదిరి: ప్రభుత్వాలు మారినప్పుడల్లా ఉద్యోగులకు అభద్రత ఏర్పాడుతుందని ఏఐటియుసి గౌరవాధ్యక్షులు ఎం.వేమయ్య యాదవ్ పేర్కొన్నారు. శనివారం ఎన్‌పి కుంట సోలార్ పవర్ ప్లాంట్ సెక్యూరిటీ , వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఏఐటియుసి జెండా ఆవిష్కరణ చేశారు. జెండా ఆవిష్కరణ అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్పీ కుంట పరిసర ప్రాంతాల్లో దాదాపు 4000 కోట్లు యురేనియం ప్రాజెక్టు నిర్మాణానికి వ్యతిరేకంగా జరిపిన పోరాటాల ప్రతి ఫలమే సోలార్ ప్రాజెక్ట్ ఇక్కడికి రావడం జరిగిందన్నారు. సోలార్ ఏర్పాటులో భూములు కోల్పోయిన రైతులకు ఇంటికి ఒక ఉద్యోగం చొప్పున ఇచ్చారని, అరకొర పరిహారం చెల్లించారని తెలిపారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా ఉద్యోగులకు అభద్రత కల్పించడం సరైన పద్ధతి కాదని ఉద్యోగులకి సరైన భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు లియాకత్, ఏఐటీయూసీ మధునాయక్, ఇలియాజ్, కార్మికులు పాల్గొన్నారు.

సబ్ రిజిస్టర్ ఆఫీస్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే కందికుంట

- పనితీరు మార్చుకోవాలని సబ్ రిజిస్టర్‌కు చురకలు

విశాలాంధ్ర-కదిరి : పట్టణంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొదటి నుండి సబ్ రిజిస్టర్ శిరీష సొమ్ము ఇచ్చుకోండి.. రిజిస్టర్ చేసుకోండి, మని తర్వాతే పని అనే రీతిలో సాగుతుందనే విమర్శలు ఎక్కువ వినిపిస్తుండడంతో తనిఖీ చేశారు. అన్ని రూములను కలయతిరిగి పనితీరు మార్చుకోవాలని లేకుంటే చర్యలు తప్పవని సిబ్బందిని హెచ్చరించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే ఉద్యోగులు సక్రమంగా పనిచేస్తే ఎవరిపై ఫిర్యాదులు రావన్నారు.

ధర్మవరంలో ఎఫ్ఎం రేడియో ఏర్పాటు

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరంలో ఏఐఆర్‌కు దీటుగా ఎఫ్ఎం రేడియోను ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే జిల్లాలో రెండు చోట్ల ఆరు టేషన్లో ఏర్పాటుకు కేంద్రం ఆమోదం వేసింది. ఎఫ్ఎం రేడియో ద్వారా విలువైన సమాచారాన్ని ఇకనుంచి శ్రోతలు వినే అవకాశం ఉంది. అంతేకాకుండా పసందైన పాటలను కూడా ప్రసారం అవుతాయి. ఇందుకు కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు కూడా జారీ చేసింది. చిన్నచిన్న ఎఫ్ఎం స్టేషన్లో నాలుగు కిలోమీటర్ల నుంచి 6 కిలోమీటర్ల వరకు ప్రసార సామర్థ్యం కలిగి ఉంటుంది. ఎఫ్ఎం రేడియోలను ప్రతి స్మార్ట్ ఫోన్ లోనూ డౌన్లోడ్ చేసుకొని పాటలు కూడా వినవచ్చు. జిల్లాలో అత్యధిక జనాభా ఉన్న ధర్మవరం హిందూపురంలో వీటిని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రచార శాఖ అధికారులు తెలిపారు. ఎఫ్ఎం రేడియో టేషన్లో ఏర్పాటు కానుండడం పట్ల ధర్మవరం పట్టణ వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఇష్టరాజ్యంగా మార్కెట్లో సుంకాల దోపిడీ

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని కాయగూరల మార్కెట్లో అదనపు సుంకాల పేరిట అధిక డబ్బులు దోపిడీ చేస్తున్నారని చిరు వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బహిరంగ వేలంలో అధికారులు నిర్ణయించిన ధరలకంటే నూరు రూపాయల వరకు వసూలు చేస్తున్నారని, 10 లేదా 20 రూపాయల రసీదు ఇచ్చి 30 నుండి 50 రూపాయలు దాకా దండుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. మరికొందరు చిరు వ్యాపారులకు రసీదులు కూడా ఇవ్వకుండా ఇష్టరాజ్యంగా 20 నుండి 100 రూపాయల దాకా వసూలు చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి రైతులు రావడం అధిక రుసుమును తెలుసుకొని విధిలేని పరిస్థితుల్లో సుంకం చెల్లిస్తున్నామని మండిపడుతున్నారు. మరికొందరు వ్యాపారస్తులయితే పట్టణ సమీపంలోని గ్రామాలకు వెళ్లి వ్యాపారం చేసుకుంటున్నారు. గతంలోనే అధిక సుంకం వసూలు చేసే వారి పైన కఠిన చర్యలు తీసుకున్న, కుక్క తోక వంకర అన్నట్లు సుంకాలు వసూలు చేసేవారి ధోరణి మారటం లేదని వ్యాపారులు చెబుతున్నారు. ఇప్పటికైనా సుంకాలు వసూలు చేసే వారి పైన నిఘా వేసి, కఠిన చర్యలు తీసుకోవాలని చిరు వ్యాపారులు కోరుతున్నారు.

ధర్మవరం రూరల్‌లో 95 శాతం పింఛన్ పంపిణీ..

విశాలాంధ్ర-ధర్మవరం: మండల పరిధిలోని గ్రామ పంచాయితీలలో గల గ్రామాలకు సచివాలయ ఉద్యోగుల ద్వారా మొత్తం 6, 866 మందికి ప్రభుత్వం నుండి 2 కోట్ల 99 లక్షల 42 వేల500 రూపాయలు రావడం జరిగింది. ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పింఛన్లను పంపిణీ చేయగా 95 శాతం నమోదైందని తెలిపారు. మిగిలిన వాటిని సోమవారం పూర్తి చేయడం జరుగుతుందని ఎంపీడీవో అబ్దుల్ నబీ తెలిపారు. పింఛన్ పంపిణీని తాను ఆకస్మికంగా తనిఖీ చేశారనని, ఎక్కడ ఎటువంటి అవకతవకలు జరగలేదని స్పష్టం చేశారు.

నేడు అయ్యప్ప స్వామికి ఓనం పూజలు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని అయ్యప్ప స్వామి భజన మందిరం నందు సెప్టెంబర్ ఒకటో తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు ప్రత్యేక పూజలు, ఓనం పూజా, పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గురుస్వామి అంబటి సతీష్ కుమార్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ అయ్యప్పస్వామి భజనలు, పాటలు నిర్వహించబడతాయని, అనంతరం అన్నదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున అయ్యప్ప భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భిక్ష స్వీకరించి ఆశీస్సులు పొందాలని తెలిపారు..

శాంతి భద్రతలకు ఎల్లప్పుడూ కృషి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణ శాంతి పద్ధతులకు ఎల్లప్పుడూ కృషి చేస్తానని వన్టౌన్ సిఐ నాగేంద్ర ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా సీఐ బాధ్యతలు చేపట్టిన మేరకు టిడిపి నియోజక వర్గ క్లస్టర్ ఇన్చార్జ్ చింతలపల్లి మహేష్, నాయకులు పనికుమార్, నాగూరు హుస్సేన్, రాళ్లపల్లి షరీఫ్,, మేకల రామాంజనేయులు, అంబటి సనత్‌కుమార్, విజయ సారధి చౌదరి,,, చట్టా లక్ష్మీనారాయణ, అమర సుధాకర్ సిఐకు శాలవాగప్పి ఘనంగా సన్మానించారు.

వృద్ధాశ్రమంలో జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-ధర్మవరం: మండల పరిధిలోని గాట్లూరు గ్రామంలో గల అనాధాశ్రమంలో ఉమ్మడి అనంతపురం సత్య సాయి జిల్లా తెలుగు యువత ఆర్గనైజింగ్ కార్యదర్శి ధర్మ వరం తిరుమలేష్ జన్మదిన వేడుకలు అనాధశ్రమంలో వృద్ధుల నడుమ జరుపుకున్నారు. తిరుమలేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ కుటుంబంలో జరిగే శుభకార్యాన్ని ఈ విధంగా అనాధాశ్రమంలో నిర్వహించుకుంటే చాలా మంచిదని, మనశ్శాంతి లభిస్తుందని తెలిపారు. ఈ ఆశ్రమానికి తన వంతు సహాయ సహకారాలు మున్ముందు అందిస్తానని తెలిపారు. తదుపరి ఆశ్రమ వ్యవస్థాపకులు ప్రపోల చంద్ర తిరుమలేసుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

కార్యసిద్ధి వీరాంజనేయ స్వామికి పూజలు



విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని శివానగర్‌లో వెలసిన కార్యసిద్ధి వీరాంజ నేయ స్వామి దేవస్థానంలో శనివారం అర్చకులు సోమ సుందర శర్మ ప్రత్యేక పూజలను వేద మంత్రాలు, మంగళ వాయిద్యాల నడమ నిర్వహించారు. అర్చకులు మాట్లాడుతూ ప్రతి మనిషికి ధైర్యం ఎంతో అవసరమని, ఆ ధైర్యం ఆంజనేయస్వామి వలన వస్తుందని తెలిపారు. తదుపరి అర్చకులు భక్తాదుల పేరిట అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. వీరాంజనేయ స్వామికి వివిధ పూలమాలలతో పాటు, తులసి, తమలపాకు, వడమాలతో చేసిన అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.

బీసీ రక్షణ చట్టం తేవాలని సీఎంకు వినతి

విశాలాంధ్ర-పుట్టపర్తి : ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన బీసీ రక్షణ చట్టం తీసుకురావాలని జిల్లా టిడిపి కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, రాయలసీమ బీసీ సంగం నాయకులు పట్టాల శ్రీరాములు శనివారం అమరావతిలో ముఖ్యమంత్రిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత సార్వత్రిక ఎన్నికలలో అధిక శాతం బీసీలు టిడిపి కూటమి వెంటే ఉన్నారన్నారు. చంద్రబాబు హామీ ఇస్తే తప్పకుండా అమలు చేస్తారన్న నమ్మకం బీసీ వర్గాలలో ఉందన్నారు. సత్య సాయి దర్శనార్థం పుట్టపర్తికి రావాలని ఆహ్వానించారు. బీసీలు ముందు నుంచి టీడీపీకి వెన్నెముక లాంటి వారిని హామీని త్వరలో చట్టం తెస్తామని హామీ ఇచ్చారన్నారు. సత్యసాయి చిత్రపటాన్ని ముఖ్యమంత్రికి అందజేశారు.

కొడికొండ చెక్‌పోస్ట్ కేసు కొట్టివేత,...

విశాలాంధ్ర-చిలమత్తూర్ రూరల్: హిందూపురం సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టులో 2012లో 60 మందిపైన బుక్కైన కేస్‌ను శనివారం జడ్జి విచారణ అనంతరం కొట్టివేశారు. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇద్దరు చిన్నారులు సాయి ఏసు స్కూల్ బస్సు ప్రమాదంలో మరణించడంతో చనిపోయిన విద్యార్థి కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని అలాగే కొడికొండ చెక్ పోస్ట్ నందు ఫ్లై ఓవర్ నిర్మాణం చేపట్టాలని జరిగిన ఆందోళన కార్యక్రమం పై పెట్టిన కేసును శనివారం కొట్టి వేయడం జరిగింది. ఆనాడు విద్యార్థి నాయకులుగా పనిచేసిన ఈ కేసులో సిపిఐ హిందూపురం కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్‌కుమార్, సిపిఐ చిలమత్తూరు మండల కార్యదర్శి బాలచంద్ర, సహాయ కార్యదర్శి నాగిరెడ్డి, వినోద్‌కుమార్ రెడ్డి, బాలాజీ, శంకర్, శ్రీనివాసులు, నర్సింహమూర్తి, అమర్‌నాథ్‌రెడ్డి మహేష్, రాఘవేంద్ర, తదితరులు ఉన్నారు.

ప్రతిష్టాత్మకంగా పెన్షన్ల పంపిణీ : ఎమ్మెల్యే సింధూర

విశాలాంధ్ర-ఓడిసిరూరల్/ అమడగూరు : టీడీపీ ప్రభుత్వం పేదలకు ప్రతి ష్టాత్మకంగా పెన్షన్లను అందిస్తున్నట్లు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఓడిసి రూరల్‌లోని ఇన గలూరు పంచాయతీలోని గాజు కుంటపల్లి, వెంకటాపురం పంచాయతీలోని నారప్ప గారిపల్లి, నల్లగుట్లపల్లి, గ్రామాలలోని వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, కళాకారులకు ఎమ్మెల్యే పెన్షన్లను అందజేశారు. ఒకటవ తేదీ ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే పెన్షన్లను పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ జయచంద్ర, సర్పంచ్ శంకర రెడ్డి, అంజనప్ప మారప్ప, జౌలి బాబా, వీఆర్వో ఆంజనేయులు పాల్గొన్నారు. అలాగే అమడగూరు మండంలో జోరు వర్షంలో పింఛన్లు పంపిణీ జరిగింది.

జిల్లాలో 94.14 శాతం పింఛన్ల పంపిణీ

- ఉదయం 6 గంటలకే అధికారుల హడావుడి

విశాలాంధ్ర-పుట్టపర్తి : జిల్లావ్యాప్తంగా 2.69 లక్షల మంది పింఛన్దారులు ఉండగా శనివారం సాయంత్రం 6 గంటలకు 94.14 శాతం మందికి పింఛన్లు పంపిణీ చేశామని డీఆర్‌డిఎ పీడీ నర్సయ్య తెలిపారు. ఆది వారం సెలవు కావడంతో ఒకరోజు ముందు గానే పింఛన్లు పంపిణీ చేయాలని ప్రభుత్వ ఆదేశాలతో అధికారులు అధికార పక్షం నాయకులు శనివారం 6 గంటలకే పింఛన్‌దారుల తలుపులు తట్టి పింఛన్లు పంపిణీ చేస్తూ హడావిడి చేశారు. ఒకరోజు ముందుగానే పింఛన్లు పంపిణీ పై సర్వత్రా హర్షం వ్యక్తమైంది. కలెక్టర్ టిఎస్ చేతన్ సైతం స్వయంగా కొత్త చెరువులో పింఛన్లు పంపిణీ చేశారు. పుట్టపర్తి శాసనసభ్యురాలు పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రిపల్లె రఘునాథరెడ్డి, నల్లమాడ, ఓడిసి, అమడ గూరు మనలాల్లో పర్యటించి పింఛన్లు పంపిణీలో పాల్గొన్నారు. టిడిపి అధికార పార్టీ నాయకులు వారి వారి గ్రామాల్లో పింఛన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. పుట్టపర్తి మున్సిపాలిటీలో చైర్మన్ తుంగ ఓబుళపతి, కమిషనర్ అంజయ్య పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. గతంలో వైసీపీ ప్రభుత్వం ఉన్నప్పుడు వాలంటీర్ల ద్వారా పంపిణీ చేసేవారు. ప్రస్తుతం వాలంటీర్ల వ్యవస్థ లేకపోయినా పింఛన్ పంపిణీకి ఎలాంటి ఇబ్బందులు తలెత్తలేదు.

తాగునీటి పైప్‌లైన్ లీకేజ్ అరికట్టండి..

విశాలాంధ్ర-రొళ్ల: మండల పరిధిలోని బి.జీ హళ్లి గ్రామ పంచాయితీ పరిధిలోని జి.జి హట్టి గ్రామంలో సుమారు100 కుటుంబాలు కలిగి ఉన్నాయి. ఈ గ్రామానికి ఒకే ఒక్క తాగునీటి ట్యాంకు ఉన్నది ఆ ట్యాంకు దగ్గర పైప్లైన్ పగిలి నీరు వృథాగా సిసి రోడ్ల పైన పారుతోంది. నీరు నిల్వ చేరి దాని ద్వారా గడ్డి పెరిగి దోమల బెడద ఎక్కువై ప్రజలు తీవ్ర అనారోగ్యానికి గురి అవుతున్నారు. ఇటీవల ఎం.రాయపురం పంచాయతీలో అతిసార వ్యాధితో ప్రజ లు తీవ్ర ఇబ్బందిపడ్డారు డ్రైనేజీ క్లీనింగ్ చేసి ఐదేళ్లు కావస్తున్నది. పైప్‌లైన్ లీకేజీని తక్షణమే మరమ్మతు చేయించాలని గ్రామస్తులు కోరుతున్నారు..

నల్లబాల సీఐగా నరేంద్ర రెడ్డి

విశాలాంధ్ర-నల్లమాడ : నల్లమాడ సీఐగా నరేంద్ర రెడ్డి స్థానిక నల్లమాడ సర్కిల్ కార్యాలయంలో శనివారం బాధ్యతలు చేపట్టారు. గతంలో సీఐగా పని చేస్తున్న రాజేంద్ర యాదవ్ బదిలీపై కల్యాణదుర్గంకు వెళ్లాడు. ప్రజలకు అందుబాటులో వుండి సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి. చేస్తానని నరేంద్రరెడ్డి తెలిపారు.

విద్యార్థులు మత్తుకు దూరంగా ఉండాలి ..

విశాలాంధ్ర-కదిరి: మత్తు పదార్థాల వినియోగం వలన జీవితాలే నాశనమవుతాయని రూరల్ సీఐ మోహన్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. శనివారం హరీష్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఎంఎస్ కిరణ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీఐ మాట్లాడుతూ మత్తు పదార్థాలకు అలవాటు పడ్డారంటే సామాజిక, మానసిక, శారీరక, అనారోగ్యాలు తలెత్తుతాయని తెలిపారు. ప్రతిఒక్కరూ డ్రగ్స్‌కు దూరంగా ఉంటూ ఆరోగ్యవంతమైన జీవి తాన్ని గడపాలని తెలిపారు. మత్తు పదార్థాలు ఎవరైనా తరలిస్తున్న అనుమానా స్పదంగా తిరుగుతున్న 100, 9440901882 సమాచారం అందించాలని కోరారు.

అడిషనల్ ఎస్పీ శ్రీనివాసులుకు సన్మానం

విశాలాంధ్ర-పెనుకొండ : పెనుకొండ డి.ఎస్.పి ఆఫీస్ సిబ్బంది శనివారం అడిషనల్ ఎస్పీగా పదోన్నతి పొందిన డిఎస్పి శ్రీనివాసులు సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఆయన భవిష్యత్తులో ఇంకా మంచి పదోన్నతులు పొందాలని కోరుతూ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ ఐ శ్రీరాములు, రామ్మోహన్, మధుసూదన్, నాగరాజు, గంగాధర్, రంగారెడ్డి పాల్గొన్నారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడండి

విశాలాంధ్ర-గుడిబండ: మొక్కలు నాటి పర్యావారణాన్ని రక్షించాలని గుడిబండ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ పద్మావతి తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు శనివారం జంబలబండ, గొల్ల హట్టిలలో అంగనవాడి కార్యకర్తలతో కలిసి వనమహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు.విరివిరిగా చెట్లు నాటడం ద్వారా అధిక వర్షాలు కురిసి భూగర్భ జలాలు పెరుగుతాయని తద్వారా రైతులకు పాడి పంటలతో సుఖసంతోషాలతో జీవిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనాథ్, టీడీపీ నాయకులు భూదిపల్లి జయరామప్ప, మాజీ ఎంపీటీసీ వెంకటేష్ పాల్గొన్నారు.

సంపద సృష్టించ గల సమర్థుడు సీఎం చంద్రబాబు..

- రాష్ట్ర బీసీ శాఖ మంత్రి ఎస్.సవిత
- పరిగి మండల కేంద్రంలో పెన్షన్ల పంపిణీ

విశాలాంధ్ర-హిందూపురం : సంపద, ఉపాధి సృష్టించ గల సమర్థ నాయకుడు సీఎం చంద్రబాబేనని రాష్ట్ర బీసీ శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రజలంతా మూడోసారి పండగ చేసుకుంటున్నారని, ఒక రోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ చేయడంతో లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యుల్లో ఆనందం నెలకొందని తెలిపారు. శనివారం పరిగి మండలం కేంద్రంలోని ఎస్సీ కాలనీ, బోయగేరి కాలనీ, సీతారాం కాలనీలో మంత్రి సవిత స్వయంగా ఇంటింటికీ వెళ్లి లబ్దిదారులకు పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ, ఒకటో తేదీ ఆదివారం కావడంతో లబ్ధిదారులు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ఒక రోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ చేయాలని సీఎం చంద్రబాబునాయుడు ఆదేశించారన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా, ఒక రోజు ముందుగానే రాష్ట్ర వ్యాప్తంగా 66 లక్షల పెన్షదారులకు దాదాపు రూ.3 వేల కోట్లు పంపిణీ చేస్తున్నా మన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగా వెయ్యిరూపాయలు పెంచుతూ జులైలో 7 వేలు, ఆగస్టులో 4 వేలు అందజేశామన్నారు. సీఎం నిర్ణయంతో గ్రామాల్లో తమకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, ఆనందం వ్యక్తంచేశారు.

పదవీ బాధ్యతలు చేపట్టిన మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున

విశాలాంధ్ర-ధర్మవరం : ధర్మవరం మున్సిపల్ కమిషనర్‌గా రెండవసారి మల్లికార్జున పదవీ బాధ్యతలను చేపట్టారు. ఇంతకు మునుపు కమిషనర్ గా విధులు నిర్వర్తిస్తూ, గుంతకల్ మున్సిపాలిటీకి బదిలీ అయ్యారు. తదుపరి ఎన్నికల దృష్ట్యా ఆదోని మున్సిపాలిటీకి బదిలీ వేశారు. అనంతరం ప్రభుత్వ ఆదేశాల మేరకు రెండవసారి తిరిగి ధర్మవరం మున్సిపాలిటీకి కమిషనర్‌గా రావడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలోని అధికారులు సిబ్బంది కమిషనర్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికు తన వంతుగా తాను కృషి చేస్తానని, కార్యాలయంలోని అధికారులు సిబ్బంది సహాయ సహకారాలతో, తాను పనిచేస్తానని తెలిపారు. పట్టణ పరిశుభ్రత, మున్సిపాలిటీకి రావలసిన రెవెన్యూ తదితర విషయాలపై ప్రత్యేక శ్రద్ధను కనపరుస్తారని తెలిపారు.

అర్హులందరికీ పింఛన్ పంపిణీ చేస్తాం..

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని అర్హత గల వారందరికీ కూడా పెన్షన్ పంపిణీ కార్యక్రమం చేయడమే మా ధ్యేయమని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున తెలి పారు. శనివారంఆయన మాట్లాడుతూ పట్టణంలో 18,351 మందికి 7 కోట్ల 92 లక్షల 19 వేలు రూపా యలు ప్రభుత్వం ద్వారా నిధులు రావడం జరిగిందని, ఈ నిధులను ఉదయం 6 నుండి సాయంత్రం 6 వరకు సచివాలయ ఉద్యోగుల ద్వారా 94 శాతము పంపిణీ చేశామన్నారు. మిగిలిన వారికి సోమవారం పంపిణీ చేస్తామని తెలిపారు. పురపాలక అధికారులు పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారని, ఎక్కడ ఎటువంటి అవకతవకలకు తావులేకుండా చూడడం జరిగిందని తెలిపారు.

నిందితులను అరెస్టు చేయాలని రాస్తారోకో..

విశాలాంధ్ర-కొత్తచెరువు: మండల పరిధిలోని లింగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన గొర్రెల కాపరి శ్రీరాములు శుక్రవారం రాత్రి తన ఇంటిలోనే ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుని మృతి చెందాడు. ఎస్సీ కాలనీకి చెందిన స్లీపర్ తనపై అత్యాచార వేతనానికి పాల్పడ్డారని, మృతిని పై నిందలు వేయడంతో ఆమె కుటుంబ సభ్యులు బంధువులు నిన్ను చంపుతామని బెదిరించారు. దీనితో ఆయన భయభ్రాంతులకు గురై ఆత్మహత్య చేసుకుని మృతి చెందాడు. ఇందుకు కారుకులైన నరసింహులు, నాగభూషణ, శ్రీరాములు, మరి కొందరు నిందితుల పైన కేసులు నమోదు చేసి వారిని అరెస్టు చేయాలని కురుబ సంఘం నాయకులు, బంధువులు, కుటుంబ సభ్యులు, అంగడి ప్రభాకర్, చెన్నప్ప, పెద్దన్న, రామచంద్ర, నాగేంద్ర, వీరి ఆధ్వర్యంలో శనివారం సాయంకాలం నాలుగు రోడ్ల కూడలిలో వందలాది మందితో రాస్తారోకో నిర్వహించారు. వాహనాలు రాకపోకలు పూర్తిగా స్తంభించి పోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆత్మహత్య చేసుకుని రెండు రోజులవుతున్న పోలీసులు ఆ కేసును నీరు కార్చడానికి ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. తక్షణమే ఇందుకు బాధితులైన నిందితులను అందరిని అరెస్టు చేయాలన్నారు. శుక్రవారం సాయంకాలం ఒకరిని మాత్రమే అదుపులోకి తీసుకొని అతని కూడా జామినుపై వదిలి పెట్టారన్నారు. ఈ కేసును నీరు కారుస్తున్నారు అన్నారు. పోలీసులు అక్కడికి చేరుకొని ఆ సంఘం నాయకులతో చర్చించి 24 గంటల లోపల నిందితులను అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరుస్తామని తెలపడంతో వారు రాస్తారోకో విరమించారు.

గురువుల జీవితం స్ఫూర్తిదాయకం.. డీఈఓ

విశాలాంధ్ర-లేపాక్షి : గ్రామీణ ప్రాంతాల నుండి ప్రభుత్వ పాఠశాలలో విద్యాబుద్ధులు నేర్చుకొని ఉన్నత స్థాయికి ఎదిగినప్పుడు మొదట గుర్తుకొచ్చేది గురువుల నేర్పిన జీవితమేనని క్రమశిక్షణతో విద్యార్థుల ఎదుగుదలకు కృషి చేస్తే వారి జీవితం స్ఫూర్తిదాయకమని జిల్లా విద్యాశాఖ అధికారి మీనాక్షి పేర్కొన్నారు. శనివారం ఉదయం జవహర్ నవోదయ విద్యాలయంలో లేపాక్షి పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న ఇందిర విరమణ కార్యక్రమంలో ఘనంగా నిర్వహించారు. వీడ్కోలు కార్యక్రమంలో చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు పెద్ద ఎత్తున అందర్నీ ఆకట్టుకుంది ఈ కార్యక్రమానికి తాహసిల్దార్ సౌజన్య లక్ష్మి మండల కన్వీనర్ జయప్ప ఎంఈఓ నాగరాజు కుళ్లాయప్ప ధనశ్రీ, నాగ సాయినాథ్ విజయ్ శేఖర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహిళ మెడలోని బంగారు గొలుసు చోరీ

విశాలాంధ్ర-గోరంట్ల: ద్విచక్ర వాహనం లో వచ్చిన ఇద్దరు వ్యక్తులు మహిళ మెడలోని బంగారు చైనును లాక్కెళ్ళిన సంఘటన గోరంట్ల మండలంలో చోటుచేసుకుంది, గోరంట్ల మండలం లోని కమ్మవారి పల్లిపంచాయతీ, ఎముకలగుట్లపల్లి గ్రామంలో రంగారెడ్డి ఇంటి వద్దకు వెళ్లి ఎండిఓ ఆఫీసు నుండి వచ్చాము ఆధార్ కార్డు ఇవ్వండి అని ఫోటోలు తీయాలని చెప్పి బాధితురాలు శివమ్మ ఇంటి ముందు నిలబడి వుండగా,భర్త రంగారెడ్డి నిజమేననిమోసపోయి, ఆధార్ కార్డు తీసుకురావడానికి ఇంటిలోకి వెళ్ళగా, ద్విచక్ర వాహనంపై ఒక వ్యక్తి వుండగా, మరో వ్యక్తి శివమ్మ మెడలోని నాలుగు తులాల బంగారు చైనును గట్టిగా లాక్కొని పరారు కావడంతో వారు కేకలు వేసుకుంటూ వారినీ వెంబడించినా ఫలితం లేకుండా పోయింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

ప్రధాని మోడీ పదేళ్లలో చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లండి

విశాలాంధ్ర-గోరంట్ల : దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ఏర్పడిన బీజేపీ ప్రభుత్వం 10 ఏళ్లుగా చేస్తున్న అభివృద్ధి సంక్షేమం విప్లవాత్మక నిర్ణయాలను ప్రతి గడప ప్రతి తలుపు తట్టి తెలియజేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ పిలుపునిచ్చారు. 4 లక్షల సభ్యత్వాలే లక్ష్యంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు, పోలింగ్ బూత్ అధ్యక్షులు పని చేయాలని కోరారు. ఈ మేరక శనివారం గోరంట్లలోని తన స్వగృహంలో పార్టీ నాయకులు కార్యకర్తలు భూత్ అధ్యక్షులతో పాటు మీడియాతో మాట్లాడుతూ మిగతా పార్టీల కంటే భిన్నంగా ఆరేళ్లకు ఒకసారి ప్రతిఒక్కరు సభ్యత్వం తీసుకోవడం జరుగుతుందని ప్రపంచంలోనే 18 కోట్ల సభ్యత్వాలు ఉన్న ఏకైక పార్టీ బీజేపీ అన్నారు. మొదటి విడతగా సెప్టెంబర్ 2 నుండి 25 వరకు మరియు రెండవ విడతగా అక్టోబర్ 1 నుంచి 15వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు, ఉమ్మడి అనంతపురం జిల్లాలో రెండు లక్షల 50 వేల సభ్యత్వాలు భారతీయ జనతా పార్టీకి ఉండగా నూతనంగా ఏర్పడిన సత్యసాయి జిల్లాలో నాలుగు లక్షల సభ్యత్వలు లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. 31వ తేదీన పోలింగ్ కేంద్రాలలో కార్యశాల సమావేశాలు నిర్వహిస్తామన్నారు.

వినాయక విగ్రహాలకు అనుమతి తప్పనిసరి

విశాలాంధ్ర-అమడగూరు: మండలంలో వినాయక చవితి ఉత్సవ కమిటీ నిర్వాహకులు, వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసుకునేవారు తప్పక పోలీసుల అనుమతి తీసుకోవాలని కానిస్టేబుల్ భాస్కర్ తెలిపారు. అనుమతి కొరకు మీ సెల్ ఫోన్ నంబరు, కంప్యూటర్, లాప్టాప్‌ల ద్వారా పోలీసులకు తగిన వినతి పత్రాన్ని ఆన్లైన్ ద్వారా సమర్పిస్తే పోలీసులు ఇచ్చే సూచనలు, నిమజ్జనం కొరకు కేటాయించిన దారి, స్థలం, సమయం తప్పక పాటించాలన్నారు. ఆన్లైన్ ద్వారా అనుమతి నమోదు చేసుకోవడానికి 7995095800 నంబర్ను సంప్రదించాలని సూచించారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, ఆదివారం 1, సెప్టెంబరు 2024

ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించాలి..

కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

విశాలాంధ్రబ్యూరో-అనంతపురం: ఉద్యాన పంటల సాగును మరింత పెంచేందుకు, ప్రోత్సహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం ఆత్మకూరు మండలం బి.యాలేరు గ్రామ సచివాలయం వద్ద మొక్కలు నాటి.. రూట్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్‌ను పరిశీలన చేశారు. అనంతరం గ్రామ పరిధిలో రైతు ఈశ్వరయ్యకు చెందిన చీని పంటను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ సచివాలయం మీద నుంచి నీరు వెళ్లేలా ఏర్పాటుచేసిన రూట్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్‌ను జాగ్రత్తగా నిర్వహణ చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్‌ను ఆదేశించారు. డ్వామా పీడీ క్షేత్రస్థాయిలో పర్యటించాలని, ఎన్‌ఆర్‌ఈజీఎస్ పనులను ఎంపీడీఓ పర్యవేక్షించాలన్నారు. రూట్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ వల్ల ఉపయోగాలు ఏమిటి తెలుసుకోవాలని, మండలంలో 7 రూట్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్‌లు ఏర్పాటు చేయగా, ప్రతి సచివాలయం వద్ద రూట్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్‌లను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. బి.యాలేరు గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజీలు, ఇంకుడు గుంతలు (సోప్ పిట్స్) ఏర్పాటు చేయాలని అడగడం జరిగిందని, వాటిని ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వర్షం నీటి ద్వారా పడే ప్రతి నీటి బొట్టు భూమిలోకి వెళ్లేలా చూడాలన్నారు. అనంతరం రైతు ఈశ్వరయ్యకు చెందిన చీని పంటను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉద్యాన పంటల సాగుకు రైతులు ముందుకు వచ్చేలా అవగాహన కల్పించాలన్నారు. గ్రామంలో ఎంత మంది లబ్ధి పొందారు, ఇంకా ఎంతమందికి లబ్ధి అందించే అవకాశం ఉంది అనేది గ్రామ సభలు పెట్టి అవగాహన కల్పించడం ఎంతో ముఖ్యమన్నారు. డ్రాగన్ ఫ్రూట్, చీని ఇతర పంటలు వేసేలా అధికారులు దృష్టి పెట్టాలన్నారు. ఉద్యాన పంటల సాగుకు గ్రామంలో 15 మంది రైతులు ముందుకు వచ్చారని అధికారులు తెలపగా, అర్హులందరికీ ఉపాధి హామీ కింద ఉద్యాన పంటల సాగుకు చర్యలు చేపట్టాలని, టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్‌లు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, డ్వామా పీడీ వేణు గోపాల్‌రెడ్డి, తహసీల్దార్ లక్ష్మా నాయక్, ఎంపీడీవో శివశంకర్, ఏపీడి అనురాధ, సర్పంచ్ రేణుకమ్మ, ఏపీవో విజయ కుమార్, టెక్నికల్ అసిస్టెంట్లు ఈశ్వరమ్మ, పుష్పాంజలి, సచివాలయ ఉద్యోగులు, పాల్గొన్నారు.

నిర్ణయించిన ధరకే ఇసుక..

విశాలాంధ్ర-అనంతపురం: కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో శనివారం జిల్లాస్థాయి శాండ్ కమిటీ సమావేశం జరిగింది. ఎస్పీ పి.జగదీష్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మతో కలిసి కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ఉచిత పాలసీ, గైడ్లైన్స్, పద్ధతిని ఇవ్వడం జరిగిందని, దానిని కలెక్టర్ చైర్ పర్సన్‌గా ఉన్న జిల్లా స్థాయి శాండ్ కమిటీ ఆధ్వర్యంలో అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో నిర్ణయించిన ధరకే ఇసుక రవాణా చేయాలన్నారు. జుంజురాంపల్లి స్టాక్ పాయింట్ ఇసుక లోడింగ్ పై నిఘా ఉంచేందుకు స్టాక్ యార్డ్‌లో క్లోజ్ సర్క్యూట్ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

మహిళల శీలాలతో వ్యాపారం చేస్తున్న మానవ మృగాలు

విశాలాంధ్ర-రాయదుర్గం అర్బన్: ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య రాయదుర్గం తాలూకా ప్రధాన కార్యదర్శి పార్వతి మాట్లాడుతూ గుండ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాలలో ఎలాంటి ఆధారాలు లభించలేదని ప్రభుత్వం పోలీసులు చెప్పడాన్ని ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య ఎన్‌ఎఫ్ఐడబ్ల్యు ఆధ్వర్యంలో తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము, గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల గర్ల్స్ హాస్టల్ వాష్ రూమ్స్ లలో 28 హెడేన్ సీక్రెట్ కెమెరాలు పెట్టి 300 పైగా వీడియోలు రికార్డ్ చేసి వాటిని అమ్ముకుంటు మహిళా విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఆ దుర్మార్గులను కఠినంగా శిక్షించాలి. రాష్ట్రంలో గుండ్లవల్లేరు జూనియర్ కళాశాలలో జరిగిన కెమెరాల చీకటి రహస్యాలను బయటపెట్టిన అక్కడ విద్యార్థులు తల్లిదండ్రులపైనే కేసులు పెడతామంటూ కళాశాల యాజమాన్యం కూడా బెదిరించిన సందర్భాలు సోషల్ మీడియాలో హల్చల్ చేస్తున్నాయి, ఇంత జరుగుతున్న వారిపై ఎలాంటి కేసులు నమోదు చేయకపోవడం ఏంటని అడుగుతున్నాం అన్నారు. తక్షణమే గుండ్లవల్లేరు యాజమాన్యం పైన కేసులు నమోదు చేసి ఎవరైతే ఇలాంటి దుర్ఘటనలకు పాల్పడతారో అలాంటి వారిపై నాన్ బెయిలబుల్ కేసులు పెట్టి సమగ్రంగా సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని, ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా పటిష్ఠ చర్యలు తీసుకుని రాష్ట్ర ప్రభుత్వం మరియు పోలీసు యంత్రాంగం నిజా నిజాలు నిగ్గు తేల్చాల్సిన సమయం ఇది అదేవిధంగా దీని వెనుక ఎంత పెద్ద బడా బాబులున్నా కఠినంగా శిక్ష పడేవిధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హెడెన్ సీక్రెట్ కెమెరాలో తీసిన వీడియోలన్నిటిని కూడా బయటికి రానివ్వకుండా పలు జాగ్రత్తలు తీసుకోని చర్యలు చేపట్టాలని రాష్ట్ర డిజిపిని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య తరపున కోరారు. ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య నాయకులు లక్ష్మి, నాగమ్మ, స్వాతి, అక్షయ, తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పేదలకు వరం

ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు

విశాలాంధ్ర-డీ.హీరేహాల్: ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పేదలకు వరమని ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు అన్నారు. శనివారం మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటుచేసిన పింఛన్లు పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. మురడి గ్రామం లో శ్రావణ మాసం తుది శనివారం కావడంతో ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను అందించారు. మండలంలో అన్ని గ్రామాలలో పెన్షన్ దారులు పెన్షన్ తీసుకుని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులకి కృతజ్ఞతలు తెలిపారు. ఒకటవ తేదీ ఆదివారం కావడంతో సెలవు ఉన్నందున శనివారమే పెన్షన్ ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ హనుమంత్ రెడ్డి, సీనియర్ నాయకుడు నాగల్లి రాజు, ఎంపిటిసి మురిడి గంగాధర, మాకాని వెంకటేష్, ఓబులాపురం మాజీ సర్పంచ్ సత్తెప్ప గారి వెంకటేష్, తాయప్ప, బెల బసవరాజ్, రాజు, కళ్లెం తిప్పే స్వామి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ నాయకులు

విశాలాంధ్ర - అగళి : తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఒక రోజు ముందే పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పిటిసి ఉమేష్, మరియు స్థానిక ఎంపిటిసి సభ్యులు రంగమ్మ, నాగోజప్ప, కన్వీనర్ కుమార్ స్వామి, మాజీ సింగల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, ఇరిగేపల్లి సర్పంచ్ మండల ప్రధాన కార్యదర్శి జయన్న, సర్వేయర్ హనుమంతరాయప్ప, అధికారులు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొని పెన్షన్లను పంపిణీ చేశారు.

చికిత్స పొందుతున్న వ్యక్తికి పెన్షన్ అందజేత

విశాలాంధ్ర-కూడేరు: కూడేరు మండలం పి.నారాయణపురం గ్రామం ఎస్సీ కాలనీ చెందిన, పెన్షన్ లబ్ధిదారుడు చౌడప్ప గత కొద్దిరోజులుగా అనారోగ్య కారణాల వలన అనంతపురం సర్వజన ఆసుపత్రి యందు చికిత్స పొందుతున్న చౌడప్పకి శనివారం పెన్షన్ గ్రామ పంచాయితీ అధికారి మహిళా పోలీస్ ఝాన్సీ, టిఎన్‌టీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు రోలర్ నాగరాజు ఆధ్వర్యంలో ఆస్పత్రిలో పింఛన్ అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌కు కృతజ్ఞతలు తెలియజేశాడు. కార్యక్రమంలో నారాయణపురం గ్రామ సర్పంచ్ హనుమంత్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు జే లక్ష్మన్న, వార్డ్ మెంబర్ యశోదమ్మ, మాజీ వార్డు నెంబర్ ఓబన్న పాల్గొన్నారు.

ఆటోమొబైల్లో ఎలక్ట్రానిక్ రంగం మైలురాయి..

విశాలాంధ్ర-జేఎన్టీయూఏ: ఆటోమొబైల్ ఎలక్ట్రానిక్ రంగం మైలురాయిగా నిలుస్తుందని ఎస్వియూ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ఎలెక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్ ఇంజినీరింగ్ విభాగపు అసోసియేట్ ప్రొఫెసర్ డా.వి.ఉషా రెడ్డి పేర్కొన్నారు. పీవీకేకే ఐటీలో శనివారంతో ఎఫ్ డీ పీ శిక్షణా తరగతులు ముగిసినది. 10-15 నిమిషాల్లో వాహనాన్ని 80 శాతం వరకు ఛార్జ్ చేయగలిగే అల్ట్రా ఫాస్ట్ ఛార్జింగ్ సాంకేతికత గురించి, టెస్లా కంపెనీలు ఆటోనామస్ డ్రైవింగ్ ని ఎలక్ట్రిక్ వాహనాల టెక్నాలజీని అనుసంధానం చేస్తుండటం గురించి, లిడార్, రాడార్, కృత్రిమ మేధా ఆధారిత సిస్టమ్స్ తో పూర్తిగా ఆటోనమస్ డ్రైవింగ్ గురించి, పెద్ద టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్మెంట్ సిస్టమ్స్‌ను అభివృద్ధి పరిచారన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.బండి రమేష్ బాబు మాట్లాడుతూ . భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనడంలో ఎంతో ఉపయోగకరంగా నిలుస్తాయి' అని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ డా.పల్లె కిషోర్, కోశాధికారి పల్లె సింధూర రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డా.దీప్తి జోర్దాన, ఏ ఓ డా.మనోహర్ రెడ్డి, ఎఫ్.డీ.పీ. కన్వీనర్ డా. శ్రీనివాసన్, కో- కన్వీనర్ డా.హరి ప్రసాద్, ఆర్గనైసింగ్ సెక్రెటరీ మహేష్ కుమార్ పాల్గొన్నారు.

ఫర్టిలైజర్ దుకాణాలు తనిఖీ

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ పట్టణంలో ఫర్టిలైజర్ షాపులను శనివారం మండల వ్యవసాయ అధికారి శుభకర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. షాపులలో రికార్డులను పరిశీలించారు. నకిలీఎరువులు, పురుగు మందులు విక్రయిస్తే చర్యలు ఉంటాయన్నారు రైతుల కూడా మందులు కొనుగోలు చేసేటప్పుడు క్యూఆర్ కోడ్ను పరిశీలించి కొనాలన్నారు. అలాగే మందులకు సంబంధించిన బిల్లులు కూడా తీసుకోవాలన్నారు.

తుఫాన్‌తో అప్రమత్తంగా ఉండాలి...

శింగనమల తహసీల్దార్ బ్రహ్మయ్య

విశాలాంధ్ర-శింగనమల : మండల వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో, తుఫాను ప్రభావంతో ఒక మోస్తరు నుండి భారీ వర్షాలు కురుస్తుండడంతో అధికారులు అప్ర మత్తంగా ఉండాలని శింగనమల తహసిల్దార్ బ్రహ్మయ్య ప్రకటనలో తెలిపారు. ప్రజలకు తగు సూచనలు సలహాలు ఇవ్వాలని, అవసరమైన సహాయక చర్యలకు ప్రభుత్వ సిబ్బంది సిద్ధంగా ఉండాలన్నారు. కరెంట్ తీగలు తెగిపడే ప్రమాదాల జరగకుండా చూడాలని,పొంగే వాగులు, వంకల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రజలు ప్రమాదాల బారిన పడకుండా చూడాలన్నారు,

మొక్కలు నాటండి .. పర్యావరణాన్ని కాపాడండి

విశాలాంధ్ర-రొళ్ల: మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ నన్నమ్మ తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా శనివారం మండల కేంద్రంలోని స్థానిక వెలుగు కార్యాలయం ఆవరణంలో అంగనవాడి కార్యకర్తలతో కలిసి వనమహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహిస్తు చెట్లు నాటారు. విరివిరిగా చెట్లు నాటడం ద్వారా అధిక వర్షాలు భూగర్భ జలాలు పెరుగుతాయని, తద్వారా రైతులకు పాడి పంటలతో సుఖసంతోషాలతో జీవిస్తారని తెలిపారు.

విద్యారంగ సమస్యలపై నిరంతర పోరాటాలు... ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర-ఆత్మకూరు: జిల్లాలో నెలకొన్న విద్యారంగ సమస్యలపై నిరంతర పోరాటాలు సాగిస్తామని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రమణయ్య జిల్లా కోశాధికారి హనుమంత రాయుడు జిల్లా ఉపాధ్యక్షులు నరసింహ యాదవ్ అన్నారు. ఆత్మకూరు మండలం జూనియర్ కళాశాలలో శనివారం సమావేశం నిర్వహించారు. అధ్యక్షునిగా అరుణ్ తేజ్, ఉపాధ్యక్షులుగా జగదీష్, దినేష్ నాయక్, వికాస్, మధుసూదన్, ప్రధాన కార్యదర్శిగా వంశీ, సహాయ కార్యదర్శులుగా హరి ప్రసాద్, అశోక్, మారుతి, భానుప్రకాశ్ రెడ్డిని ఎన్నుకున్నారు. నియోజవర్గ కార్యవర్గ సభ్యులుగా 19 మంది, నియోజవర్గ కౌన్సిల్ సభ్యులుగా 39 మందిని ఎన్నుకున్నారు.

గూగుల్ క్లౌడ్, డేటా సైన్స్‌లో మార్పు..

విశాలాంధ్ర-జేఎన్టీయూఏ : గూగుల్ క్లౌడ్, డేటా సైన్స్ సాంకేతిక రంగంలో సరికొత్త మార్పును అందిస్తూ ఉందని యాక్సెంచర్ కంపెనీ లో డేటా ఇంజనీర్ అసోసియేట్ టి. మధుమిధన్ పేర్కొన్నారు. శనివారం మి ట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో గూగుల్ క్లౌడ్ బీఐ, డేటా అనలిటిక్స్ , డేటాబేస్ సొల్యూషన్‌లపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ట్రెండ్‌లను గుర్తించవచ్చు, కస్టమర్ డేటాను విశ్లేషించవచ్చు అని, కొత్త ఫీచర్‌లను అభివృద్ధి చేయుటకు ఇది ఒక మంచి ప్లాట్ఫారం అని అన్నారు. నేటి కంప్యూటింగ్ ప్రపంచంలో, వర్చువలైజేషన్ అంటే వర్చువల్ స్టోరేజీ పరికరాలు, నెట్‌వర్క్‌లు, కంప్యూటింగ్ ప్లాట్‌ఫారమ్‌లను సృష్టించడం. వర్చువలైజేషన్ అనేక పరిష్కారాలను చూపుతోందన్నారు.

రైతులకు సలహాలిచ్చిన శాస్త్రవేత్తలు

విశాలాంధ్ర-ఉరవకొండ : ఉరవకొండ మండలం కోనాపురం, చిన్న ముస్టూరు, లత్తవరం గ్రామాల్లో రైతులు సాగుచేసిన పంట పొలాలను శనివారం శాస్త్రవేత్తల బృందం పరిశీలించింది. కంది వేరుశనగ ఆముదం పంటలకు ఆశించిన చీడ పీడలను పరిశీలించి తమ సలహాలు, సూచనలను రైతులకు తెలియజేశారు. ఆముదంలో గెలను ఆశించి తెగులు నివారణకు సాఫ్ 2మ్మెల్యే లీటరు వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ఎస్ శాస్త్రవేత్త శ్రీమతి మాధవి లత, నారాయణస్వామి, అగ్రనమిస్టు నటరాజ్ మరియు డివిజన్ ఏడీఏ పద్మజ వ్యవసాయ అధికారి శుభకర్ , గ్రామ రైతులు రైతు సేవ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

పెన్షన్ల పంపిణీలో పాల్గొన్న టీడీపీ నాయకులు..

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ పట్టణంలో శనివారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్స్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొ న్న స్పెషల్ ఆఫీసర్, సిరికల్చర్ జాయింట్ డైరెక్టర్ పద్మ, టీడీపీ పట్టణ అధ్యక్షులు శ్రీరాములు, మహిళా అధ్యక్షురాలు రమణమ్మ, నాయకులు త్రివేద, నంజుండ, నరేంద్ర, సుబ్రమణ్యం, షౌకత్, ఖన్నా, గోపి, శ్రీనివాసులు, శ్రీదేవి, అరుణ తదితర నాయకులు, సచివాలయ అధికారులు పెనుకొండ పెనుకొండ పట్టణంలోని చెరువురోడ్, తోటగేరి తదితర వార్డుల్లో ఇంటింటా పింఛన్లు పంపణీ చేశారు.

రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరచాలి..

విశాలాంధ్ర-బుక్కపట్నం : గ్రామీణ ప్రాంత క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మంచి ఫలితాలు సాధించాలని ఉమ్మడి జిల్లా ఫ్లోర్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ పూల ప్రసాద్ పేర్కొన్నారు. అండర్ 18 విభాగంలో ఉమ్మడి జిల్లా ఫ్లోర్ బాల్ జూనియర్, సబ్ జూనియర్స్ బాలికల జట్టు ఆగస్టు ఒకటి రెండు తేదీలలో నరసరావుపేటలో రాష్ట్రస్థాయిలో జరిగే ఫ్లోర్ బాల్ పోటీలలో పాల్గొనేందుకు వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా స్థాయి జట్టు రాష్ట్రస్థాయిలో కూడా అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఫలితాలు సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ బాల్ అసోసియేషన్ ట్రెజరర్ ప్రసన్నకుమార్, పీఈటి స్వర్ణకుమారి, రమేష్ బాబు పాల్గొన్నారు.

మంత్రి చొరవతో గురుకులంలో ప్రత్యేక చర్యలు

విశాలాంధ్ర-లేపాక్షి : ఈ నెల 27వ తేదీ అకస్మాత్తుగా జరిగిన తనిఖీలో విద్యార్థుల ఇబ్బందులు తెలుసుకున్న రాష్ట్ర మంత్రి సవిత ఆదేశాల మేరకు లేపాక్షిలోని ఏపి గురుకుల పాఠశాలలో ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు ప్రిన్సిపాల్ సుందరరాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మంత్రి తన తనిఖీలో కొన్ని లోటుపాట్లు గుర్తించి అధికారులు, సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం విధితమే.ప్రత్యేక శ్రద్ధ చూపి మరుగుదొడ్లు శుభ్రపరచడంతో పాటు విద్యుత్ సౌకర్యం కల్పించామన్నారు. విద్యార్థులు దుస్తులు ఆరవేయడానికి ప్రతి తరగతికి ప్రత్యేక తాడులు బహిరంగ ప్రదేశాలు, మేడపైన ఏర్పాటు చేసామన్నారు.

వాలంటీర్ల సేవలు అమోఘం

విశాలాంధ్ర-పెనుకొండ: పుట్టపర్తిలో శ్రీ సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా జరుగుతున్న పర్తి యాత్రలో భాగంగా సేవలు అందించిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అభినందనీయులని శ్రీ సత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ మూర్తి పేర్కొన్నారు. పర్తి యాత్ర ముగింపు అనంతరం చిత్రావతి రోడ్డులోని హారతి గాట్ దగ్గర ఎన్ఎస్ఎస్ వాలంటీలను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థి దశలోనే సేవాభావాన్ని పెంపొందించుకొని, ఉన్నత స్థాయిలో స్థిరపడి సమాజానికి తమ వంతు సహాయాన్ని అందించాలన్నారు. స్థానిక .ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి 50 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సేవలకు హాజరు కావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కేశవరావు, వైస్ ప్రిన్సిపల్ మరియు ఎన్ఎస్ఎస్ అధికారి డా. కే. జయప్ప, పతియాత్రకు ఎస్కే యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ విభాగం నుండి అధికారికంగా నియమించబడిన యన్. యస్. పి.ఆర్. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, హిందూపురం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రంగనాయకులు, సీనియర్ ఎన్ఎస్ఎస్ టీమ్ లీడర్ కుమారస్వామి పాల్గొన్నారు.

ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-గుడిబండ : మండలం పరిధిలోని కొంకల్లు గ్రామ పొలిమేరన వెలసిన శ్రీ ఆంజనేయస్వామికి శ్రావణమాసం కావడంతో భక్తులు పోటెత్తారు. ఈ క్రమంలో గ్రామస్తులు మరియు చుట్టుపక్కల గ్రామాల భక్తులు అలాగే కళ్యాణదుర్గం రిటైర్డ్ తహసిల్దార్ తిమ్మప్ప వారి కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే కర్ణాటక రాష్ట్రంలోని బట్టువనహళ్లి,పావగడ, బెంగళూరు,శిర, తుమకూరు, తదితర ప్రాంతాల నుండి వేలాదిమంది భక్తులు స్వామివారికి తైలాభిషేకం కుంకుమార్చన ఆకు పూజ తదితర పూజ అన్నదానం నిర్వహించారు.

మానేంపల్లిలో పౌరహక్కుల దినోత్సవం

విశాలాంధ్ర-లేపాక్షి : ప్రతిఒక్కరు చట్టం దృష్టిలో అందరు సమానులేనని లేపాక్షి తహసిల్దార్ సౌజన్యలక్ష్మి తెలిపారు. శనివారం మధ్యాహ్నం మండల పరిధిలోని మానేపల్లి గ్రామంలో పౌరహక్కుల దినోత్సవం కార్యక్రమంను నిర్వహించారు. హిందూపురం రూరల్ సిఐ జనార్దన్ మాట్లాడుతు చట్టాలపై అవగాహన కలిగి వుండాలని, ఎక్కడైనా కుల వివక్షత, పౌరహక్కులకు భంగం కలిగితే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలన్నారు. కార్యక్రమంలో యస్ఐ గోపి గ్రామ పెద్దలు వేణుగోపాల్‌రెడ్డి నారాయణప్ప, రామచంద్రప్ప. అధికారులు పాల్గొన్నారు.

ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రి తనిఖీ

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా వైద్య శాఖ కోఆర్డినేటర్ పాల్ రవికుమార్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో రికార్డులను తనిఖీ చేశారు. ఆసుపత్రికి వచ్చే రోగులు పట్ల వైద్య సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించ రాదని తెలిపారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ప్రభలుతున్న దృష్ట్యా వైద్య సిబ్బంది కూడా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో ఎక్కడ కూడా మందుల కొరత లేదని ప్రస్తుతం సీజనల్ వ్యాధులైన టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ వ్యాధుల పట్ల వైద్య సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నామని తెలిపారు. డాక్టర్ గంగాధర్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రికి ఇన్వర్టర్ అందజేత

దాతను అభినందించిన జిల్లా వైద్య శాఖ కోఆర్డినేటర్

విశాలాంధ్ర-ఉరవకొండ : ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రికి పట్టణానికి చెందిన రాయల భీమన్న అనే వ్యక్తి శనివారం ప్రభుత్వ ఆసుపత్రిలో బ్యాటరీ, ఇన్వర్టర్‌ను జిల్లా వైద్యశాఖ కోఆర్డినేటర్ పాల్ రవికుమార్ కు అందజేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలని దాత రాయల భీమన్న వైద్య సిబ్బందికి సూచించారు. బ్యాటరీ ఇన్వర్టర్ ఇచ్చినందుకు జిల్లా కోఆర్డినేటర్ దాతను అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గంగాధర్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలను పరిష్కరించాలి

సిపిఐ సహాయ కార్యదర్శి మహమ్మద్ గౌస్..

విశాలాంధ్ర-గుత్తి (గుంతకల్): పట్టణంలో విద్యుత్ సమస్యలపై ఏడి రంగస్వామి, ఈఆర్ఓ అధికారులను సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్ ఆధ్వర్యంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి, సహాయ కార్యదర్శి మహేష్ కోరారు. పట్టణంలో విద్యుత్ తీగలు నేలకంటుతున్నాయి. ట్రాన్స్‌ఫార్మర్లు ఊరు నడిబొట్టున ఉన్నాయి. వాటికి ఫినిషింగ్ ఏర్పాటు చేయాలని, కొన్ని స్తంభాలు పూర్తిగా నేల చూపు చూస్తున్నాయి వాటికి సపోర్టులు నిలబెట్టాలని, అదేవిధంగా ఈఆర్ఓ కార్యాలయాన్ని నడిబొడ్డు నుండి ఆలూరు రోడ్డుకు మార్చరు విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ బిల్లులు చెల్లించాలి అంటే తిమ్మంచర్ల, మారుతీ నగర్ ,డోన్బుక్లా కాలనీ విద్యుత్ వినియోగదారులకు చాలా ఇబ్బంది అవుతుంది. విద్యుత్ వినియోగదారులు కు అనుకూలమైన స్థలాల్లో విద్యుత్ బిల్లులను చెల్లించే విధంగా చూడాలని కోరారు. అధికారులు స్పందించి తెలిపిన సమస్యలను వీలైనంత త్వరలో సరి చేస్తామని నాయకులకు హామీ ఇచ్చారు.

14న జాతీయ లోక్ అదాలత్

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ కోర్టు ప్రాంగణంలోని న్యాయవాదుల సమావేశ భవనంలో సీనియర్ సివిల్ జడ్జ్ వాసుదేవన్ అదనపు జూనియర్ సివిల్ జడ్జి ముజీబ్ ఫసల్ సయ్యద్ న్యాయవాదులతో సమావేశమై సెప్టెంబర్ 14వ తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ సంఖ్యలో కేసుల పరిష్కారానికి అందరూ కలిసికట్టుగా పనిచేద్దామని పిలుపునిచ్చారు. రాజీదగ్గ కేసులను లోకదాలతో పరిష్కరించి కక్షదారులకు సులభతర మార్గమని, ఏర్పాటు చేయడంలో మనమందరము కలిసికట్టుగా పనిచేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో న్యాయవాదులు బార్ అసోసియేషన్ అధ్యక్షులవారు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ యువకుడు మృతి

విశాలాంధ్ర-బొమ్మనహల్: మండలంలోని ఉద్దేహళ్ గ్రామానికి చెందిన బి.రామాంజి (24) చికిత్స పొందుతూ బళ్లారి విమ్స్‌లో మృతి చెందిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. బొమ్మనహళ్ ఎస్సై నబీ రసూల్ తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన ఆంజనేయులు కుమారుడు రామాంజి తాగుతూ పని పాట లేకుండా పెరుగుతున్నాడు. ఆగస్టు 28వ తేదీన కుటుంబ సభ్యులు మందలించడంతో తాగుతూ ఇలా వ్యవహరిస్తుంటే కుటుంబ పోషణ ఎలా జరుగుతుందని తల్లిదండ్రులు మందలించారు. దీంతో జీవితం పై విరక్తి చెంది ఇంట్లో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా బళ్లారి విమ్స్ కు తరలించారు అక్కడ చికిత్స పొందుతూ శనివారం వేకువజామున మృతి చెందినట్లు తెలిపారు. భార్య ఆదిలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని శవానికి పోస్టుమార్టం నిర్వహించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అన్నారు.

ముందస్తుగా ఉపముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు..

విశాలాంధ్ర-గుత్తి: ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు సందర్భంగా రెండు రోజులు ముందుగానే గుత్తి మండలం ఊబిచర్ల గ్రామంలో శనివారం జనసేన పార్టీ నాయకులు నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుంతకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సోదరుడు గుత్తి మండలం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ ,గుంతకల్ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త వాసగిరి మణికంఠ హాజరయ్యారు. ఊబిచర్ల గ్రామానికి చెందిన తలారి ఆంజనేయులు 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా గుమ్మనూరు నారాయణ వాసగిరి మణికంఠ ఆంజనేయులును సన్మానించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, బీజేపీ కార్యకర్తలు జనసేన సైనికులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పింఛన్ల పంపిణీ..

ఎంపీడీఓ సాల్మన్

విశాలాంధ్ర-రాప్తాడు: మండలవ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ప్రశాంతంగా పంపిణీ చేశామని ఎంపీడీఓ సాల్మన్ తెలిపారు. ఈనెల 1వ తేదీ ఆదివారం అయినందున ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆగస్టు 31వ తేదీన పంపిణీ చేశామన్నారు. మండల కేంద్రంలో పింఛను పంపిణీని తహశీల్దార్ పి.విజయకుమారి పరిశీలించారు. టీడీపీ మండల కన్వీనర్ పంపు కొండప్ప, ప్రధాన కార్యదర్శి దగ్గుబాటి శీనా మాట్లాడుతూ సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు ఎమ్మెల్యే పరిటాల సునీత సారథ్యంలో గ్రామాల్లో పార్టీలకతీతంగా పింఛన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సర్పంచులు సాకే తిరుపాల్, మిడతల శీనయ్య, ఉజ్జినప్ప, లక్ష్మీదేవి, ఎంపీటీసీలు జాఫర్, మోదుపల్లి రవి పాల్గొన్నారు.